




సదాశివపేటలో 'విద్యా కానుక': నిరుపేద

## విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ



భరతనాట్య ప్రదర్శనకు బయలుదేరిన చిన్నారి...

## రోడ్డు ప్రమాదంలో విషాదాంతం



- ఆర్టీసీ బస్సు ఢీకొని 13 ఏళ్ల వైష్ణవి మృతి
- అమ్మమ్మ ఊరి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ఘోర ప్రమాదం
- కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు



పెద్దచెరువు వివాదానికి

# మంత్రి రాజీ ఫార్ములా



- 33 మంది కన్నాన్‌పల్లి మత్స్యకారులకు సభ్యత్వ హామీ.. ఈసారి చేపల వేట గడిపెద్దాపురానికే
- గొడవలకు దూరంగా ఉండాలని సూచించిన మంత్రి దామోదర
- కోర్టు తీర్పు వచ్చే వరకు శాంతియుత వాతావరణానికి ఇరు గ్రామాల అంగీకారం

# రజతోత్సవ వేడుకలకు అంకురార్పణ



వేద బ్రాహ్మణుల రుద్ర పారాయణం...మాధవానంద సరస్వతీ స్వామి అనుగ్రహ భాషణం...భక్తుల కోలాహ లం నడుమ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ రజతోత్సవ వేడుకలు. ఆదివారం వైభవంగా జరిగాయి. ఆలయం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా రజతోత్సవ వేడుకల్లో భాగంగా తొలి రోజు అయ్యప్ప, గణపతి, సుబ్రమణ్యం స్వా ముల విగ్రహాల అలంకరణ, మహాభి .షేకం నిర్వహించారు.



# సదాశివపేటలో 'విద్యా కానుక': నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ

**ఉదారత చాటుకున్న కౌన్సిలర్ ఫణి కృష్ణ: 100 మంది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు ఆర్థిక ఇబ్బందులతో చదువు దూరం కాకూడదు: సదాశివపేటలో ఘనంగా విద్యా కానుక కార్యక్రమం పేద విద్యార్థులకు అండగా కౌన్సిలర్.. స్వగృహంలో ఉచిత పుస్తకాల పంపిణీ**





**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్** రిపోర్టర్ ఎర్ర వీరేందర్ గౌడ్ :సదాశివపేటలో పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 1వ వార్డు కౌన్సిలర్ ఫణి కృష్ణ తన ఉదారతను చాటుకున్నారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో విద్యా కానుక కార్యక్రమం ఘనంగా జరిగింది. వార్డు కౌన్సిలర్ ఫణి కృష్ణ ఆధ్వర్యంలో వారి స్వగృహం నందు ఈ ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్న దాదాపు 100 మంది పేద విద్యార్థులను గుర్తించి, వారికి ఉచితంగా నోట్ పుస్తకాలను అందజేశారు.ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు కౌన్సిలర్ ఫణి కృష్ణ తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, పట్టణానికి



మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. తమ పిల్లలకు ఉచితంగా పుస్తకాలు అందించడం పట్ల వార్డు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కౌన్సిలర్ ఫణి కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్ హుస్సేన్ బిఆర్ఎస్ మైనారిటీ పెద్దలు, సయ్యద్ ముస్తఫా,చిల్వేరు రవి,చిల్వేరు వెంకన్న,రుమన్ల రాజు,గాజుల కృష్ణ,కొంగర ప్రభు,ఆసిఫ్, సోహైల్, కె.ధనుంజయ గౌడ్,ఎర్ర సంక్షయ్,ఎర్ర పాలనేత్ర మరియు వార్డు ప్రముఖులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం..






**భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు..**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్ పూర్(ప్రజాజ్యోతి)** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం అమీన్ పూర్ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల ట్రేడ్ యూనియన్ మరియు తాపీ మేస్త్రి యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. సమస్యల పరిష్కారానికి సామర్థ్యంతో ముందుకు వెళుతూ సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. అతి త్వరలో తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికుల కోసం స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్ పి టి సి సుధాకర్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సంఘం అధ్యక్షులు నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చేగువేరా ఆశయ సాధనకు ఉద్యమం

**జహీరాబాద్‌లో ఘనంగా చేగువేరా జయంతి కార్యక్రమం**

**డివైఎఫ్ఐ జహీరాబాద్ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్**

**చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు**



**జహీరాబాద్, జూన్ 14(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రపంచ యువ కిషోరం, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, సామాజిక న్యాయం కోసం జరిగిన ఉద్యమాలకు చేగువేరా ప్రపంచ వ్యాప్తంగా స్ఫూర్తిగా నిలిచారని ఆయన సాధనకు డివైఎఫ్ ఐ ఉద్యమం ఉధృతం చేస్తామని డివైఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ రోజు చేగువేరా జయంతి సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ యువత సమాజంలో జరుగు తున్న అన్యాయాలు, అసమానతల పై స్పందిస్తూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ముందుండా లని పిలుపునిచ్చారు. చేగువేరా ఆశయాలను యువత అధ్యయనం చేసి, సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తి నేటికీ కోట్లాది మంది యువతకు మార్గ దర్శకంగా నిలుస్తోందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా – ఉపాధి సమస్యల పరిష్కారం కోసంయువత ఐక్యంగా ఉద్యమించాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపు నిచ్చారు. చేగువేరా ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, మహేష్ , విజయ్, వినోద్ కుమార్, జొన్న నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య అవగాహన శిబిరం

**– బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, కిడ్నీ సంబంధిత పరీక్షలు నిర్వహణ**

**– పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి**



**అందోలు, జూన్ 14, (ప్రజాజ్యోతి):** అందోల్–జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఎస్‌బీఐ బ్యాం కు సమీపంలో ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వ ర్యంలో ఆది వారం ఉచిత ఆరోగ్య అవగాహన శిబిరం నిర్వహించారు. ప్రజల్లో ఆరో గ్యంపై చైతన్యం పెంపొం దించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో బీపీ, షుగర్, కొలె స్ట్రాల్, కిడ్నీ ఫంక్షన్‌కు సంబంధించిన పలు వైద్య పరీక్షలను నిర్వ హించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీ లించారు. అవసరమైన వారికి వైద్య సూచనలు అందించడంతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి హాజరై శిబిరాన్ని పరిశీలించారు. ప్రజలు తరచూ ఆరోగ్య పరీక్ష లు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందు గానే గుర్తించి నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్ర మంలో మున్సి పల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, నాయకు లు ప్రవీణ్ గౌడ్, ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దచెరువు వివాదానికి మంత్రి రాజీ ఫార్ములా





**– 33 మంది కన్సాన్‌పల్లి మత్స్యకారులకు సభ్యత్వ హామీ.. ఈసారి చేపల వేట గడిపెద్దాపురానికే**

**– గొడవలకు దూరంగా ఉండాలని సూచించిన మంత్రి దామోదర**

**– కోర్టు తీర్పు వచ్చే వరకు శాంతియుత వాతావరణానికి ఇరు గ్రామాల అంగీకారం**

**అందోలు, జూన్ 14, (ప్రజాజ్యోతి):** అందోల్ మండలంలోని కన్సాన్‌పల్లి, అల్లాదుర్గ్ మండలంలోని గడిపెద్దాపురం గ్రామాల మధ్య పెద్దచెరువు చేపల వేట హక్కులపై ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న వివాదం కీలక దశకు చేరుకుంది. ఇటీవల ఉద్రిక్తతలకు దారితీసిన ఈ సమస్యపై కన్సాన్‌పల్లి ముదిరాజ్ మత్స్యకారులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి తమ గోడును వినిపించగా, మంత్రి సూచించిన రాజీ ఫార్ములాతో వివాదానికి తాత్కాలికంగా విరామం లభించినట్లు కనిపిస్తోంది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రి నివాసంలో ఆదివారం జరిగిన సమావేశంలో కన్సాన్‌పల్లి మత్స్యకారులు పెద్దచెరువుపై తమ హక్కులను వివరించారు. దశాబ్దాలుగా తాము నష్టపోతున్నామని, స్కిల్ టెస్ట్‌లో అర్హత సాధించిన తమ గ్రామానికి చెందిన 33 మంది మత్స్యకారులకు ఇప్పటికీ మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం కల్పించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**మంత్రి రాజీ ఫార్ములా..**

మత్స్యకారుల వాదనలను సుమారు గంటపాటు ఓపికగా విన్న మంత్రి దామోదర రాజనర్సింహ ఈ సమస్య ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని గుర్తుచేశారు. తుది నిర్ణయం న్యాయస్థానం ద్వారా వెలువడే వరకు ఇరు గ్రామాల ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని సూచించారు. చేపల వేట హక్కుల వివాదం కారణంగా గ్రామాల మధ్య వైరం పెంచకుండా అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని హితవు పలికారు. 33 మంది సభ్యత్వం పెద్దచెరువు వివాదంలో అత్యంత కీలక అంశంగా మారడంతో ఇరు గ్రామాల మధ్య నెలకొని ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని చక్కదిద్దేందుకు మంత్రి రాజీ ఫార్ములా సూచించారని, 33 మందిని సంఘంలో చేర్చుకునేలా గడిపెద్దాపురం మత్స్యకారులను ఒప్పించే బాధ్యత తనదేనని మంత్రి హామీ ఇచ్చినట్లు సమావేశంలో పాల్గొన్న వారు తెలిపారు.

**చేపల వేటపై కన్సాన్‌పల్లి సానుకూల వైఖరి**

మంత్రి ఇచ్చిన హామీతో కన్సాన్‌పల్లి మత్స్యకారులు కూడా తమ వైఖరిలో సానుకూల మార్పు చూపించారు. తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో ఎలాంటి ఆందోళనలు, నిరసనలు లేదా ఘర్షణలకు దిగబోమని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈసారి పెద్దచెరువులో చేపల వేటను గడిపెద్దాపురం మత్స్యకారులు కొనసాగించడంపై తమకు అభ్యంతరం లేదని ప్రకటించడం గమనార్హం.

**సయోధ్య దిశగా అడుగులు**

కన్సాన్ పల్లి మత్స్యకారులను గడి పెద్దాపూర్ మత్స్యకారులు మత్స్య సహకార సంఘంలో చేర్చుకుంటారనే మంత్రి హామీతో వెనక్కి తగ్గిన కన్సాన్ పల్లి మత్స్యకారుల నిర్ణయం ఇరు గ్రామాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులను చల్లార్చడంలో కీలక పాత్ర పోషించే అవకాశం కనిపిస్తోంది. అధికారుల కార్యాలయాలు, మత్స్యశాఖ సమావేశాలు, న్యాయస్థానాల వరకు వెళ్లిన ఈ వివాదంపై మంత్రి స్థాయిలో జరిగిన చర్చలతో ఇరు వర్గాల మధ్య రాజీ కుదుర్చేందుకు సయోధ్య దిశగా అడుగులు పడినట్లు కనిపిస్తున్నాయి. అయితే గత కొన్నేళ్లుగా నెలకొని ఉన్న ఈ వివాదానికి పూర్తి స్థాయి పరిష్కారం లభించాలంటే మంత్రి ఇచ్చిన హామీ మేరకు కన్సాన్‌పల్లి మత్స్యకారులకు సభ్యత్వ పరిష్కారం లభించడంతో పాటు భవిష్యత్తులో చేపల వేట హక్కులు దక్కితే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, పెద్దచెరువుపై మంత్రి రాజీ ఫార్ములా కు గడి పెద్దాపూర్ మత్స్యకారులు ఒప్పుకుంటారా అన్నది వేచి చూడాల్సిన అంశం

# ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి అండ




**-- 13 మందికి రూ. 6.64 లక్షల చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తున్నదని పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 6,64,500/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి గొప్ప భరోసాను ఇస్తున్నదని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అందుబాటులో ఉంటాను" అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం నాయకులు నరేందర్ రెడ్డి ,గోవర్ధన్ గౌడ్ నాగేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో డి.ఎస్.ఎస్.పి విద్యార్థుల సత్తా


**గుమ్మడిదలకు గుర్తింపు తెచ్చిన ప్రతిభావంతులు**



**గుమ్మడిదల(ప్రజాజ్యోతి)** గుమ్మడిదల మండలానికి చెందిన డి.ఎస్.ఎస్.పి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి పలు బహుమతులు సాధించారు. వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకుని గుమ్మడిదల ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. ముఖ్యంగా క్లాసికల్ డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించడం విశేషంగా నిలిచింది. అకాడమీ మాస్టర్ శివ శిక్షణలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ నైపుణ్యంతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. కఠోర సాధన, పట్టుదలతో రాష్ట్రస్థాయిలో విజయాలు నమోదు చేసి అకాడమీ ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు కళారంగంలోనూ రాణించడం గర్వకారణమని, తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. డి.ఎస్.ఎస్.పి డ్యాన్స్ అకాడమీ మాస్టర్ శివ శిక్షణలో విద్యార్థులు సాధిస్తున్న విజయాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. పోటీల్లో ఏ. యశస్విని, ఆకాంక్ష, హరిప్రియ, యశ్మిత, అనన్యలు ప్రథమ బహుమతులు సాధించగా, వరుణ్, సాయి, అశ్వత్, గణేష్, సిద్ధులు ద్వితీయ బహుమతులు అందుకున్నారు. అక్షయ, రుచిత, వర్షితలు తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. క్లాసికల్ డాన్స్ విభాగంలో విద్య ద్వితీయ బహుమతి సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. విజేతలను తల్లిదండ్రులు, స్థానికులు ఘనంగా అభినందించారు.

## కల్హేర్‌లోని జాతీయ రహదారి పైన ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి.

**ఒకరికి తీవ్ర గాయాలు.**



**కల్హేర్, జూన్ 14:** ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ మండలం మాసన్పల్లి సమీపం లోని బ్రహ్మణపల్లి వద్ద జాతీయ రహదారి--161పై ఆదివారం ఘోర రోడ్డు ప్రమా దం చోటు చేసుకుంది. వ్యాన్, బైక్ ఎదురె దురుగా ఢీకొనడంతో ఈ ప్రమా దం సంభవించింది. ఈ ఘటన లో ఆరెడ్ గ్రామానికి చెందిన గవ్వల సంగయ్య తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మాసన్పల్లి గ్రామానికి చెందిన కుర్మ దేవమ్మ తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సిబ్బంది, పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబం ధించిన వివరాలను సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాదం కారణంగా కొంత సేపు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను సవ్యం గా నిర్వ హించారు.

## వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పర్యటన.

సంబంధిత శాఖల అధికారులతో పరిస్థితి సమీక్ష.

తహశీల్దార్ అశోక్



కొండాపూర్ ప్రజా జ్యోతి ఇటీవల శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కొండాపూర్ మండల తహశీల్దార్ అశోక్ క్షేత్రస్థాయిలో పర్యటించి వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. వర్షాల కారణంగా నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, కూలిపోయిన ఇళ్లు, రోడ్లపై పడిపోయిన చెట్లను నేరుగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అశోక్ మాట్లాడుతూ.. వర్షాల వల్ల ఏర్పడిన సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, రోడ్లపై పడిన చెట్ల తొలగింపు, దెబ్బతిన్న ఇళ్ల వివరాల సేకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. భారీ వర్షాల ప్రభావంతో మండలంలో అధిక సంఖ్యలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని పేర్కొన్నారు. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయమని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. వర్షాల కారణంగా నష్టపోయిన వారికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ అశోక్ వెల్లడించారు.

## అనారోగ్య బాధితుడికి రూ.2 లక్షల ఎల్.ఓ.సి అందజేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్..



కొండాపూర్ ప్రజా జ్యోతి కొండాపూర్ మండల పరిధిలోని తొగర్‌పల్లి గ్రామానికి చెందిన నీమూరి ప్రశాంత్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భారీగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి రూ.2 లక్షల విలువైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. సదాశివపేటలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, పార్టీ జనరల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షుడు గొల్ల అంజన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి, సైదాపూర్ సర్పంచ్ రామగౌడ్, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, బెంటు బాలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రచిత్, గంగయ్య, అమీర్, హానక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

-- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి హనుమంతరావు




**సంగారెడ్డి ప్రతినిధి, ప్రజాజ్యోతి జూన్ 14:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి హనుమంతరావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మాధవ సదన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కరువు భత్యం (డీఏ) బకాయిలను విడుదల చేయడంతో పాటు, నూతన వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను వెంటనే ప్రకటించి 51 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న వేతనాలు, సర్వీస్ నిబంధనలు, ఉద్యోగ భద్రత, పదోన్నతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే గురుకుల విద్యాసంస్థల్లో అమలవుతున్న ప్రస్తుత సమయ సారిణి కారణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులపై అధిక ఒత్తిడి పడుతోందని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించడం, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం వంటి అంశాలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టేందుకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దత్తాత్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర సేవా విభాగ్ కో-కన్వీనర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కో-కన్వీనర్ విజయ్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ నరసింహులు, జిల్లా కోశాధికారి తుక్కప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలాల బాధ్యులు, తపస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణకు కాబోయే సీఎం కవిత

- చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో
- జెండా పండుగ అమరుల త్యాగాలను గుర్తించాలి




**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 14 :** మండల కేంద్రంలో చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వాన్ని బలపరుస్తూ ఆదివారం కొల్చారం మండలం కేంద్రంలో టిఆర్ఎస్ జండా ఎగరవేసి జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణకు కాబోయే సీఎం కవితక్క అంటూ చలం గారి అపర్ణ తెలుపుతూ జై టిఆర్ఎస్ జై కవితక్క అంటూ నినాదాలు చేశారు. టీఆర్ఎస్ జెండా పండుగ ఘనంగా జరుపుకున్నారు. మొదటగా కొల్చారం మండలం కేంద్రంలోని రహదారి ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాంచజన్య' సూత్రాలను ప్రతి గడపకూ చేరవేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్య వైద్య వ్యవసాయం ఉపాధి తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి జరగాలి అంటే టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి కవితక్కతోనే సాధ్యమని తెలంగాణలో చదివే నిరుపేద విద్యార్థులకు ఉపాధి విద్య వైద్యం ఆమెతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జి చంద్రశేఖర్, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జులు బట్టి అజయ్ ,రమేష్ గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గణేష్ కుమార్, మెదక్ టౌన్ ఇంచార్జ్ నందకిషోర్,టిఆర్ఎస్ నాయకులు అశోక్, ఈ .రమేష్ ,లలిత యాదవ్, శశిధర్ , స్రవంతి వెంకటేష్, స్వర్ణ, ప్రశాంత్,పద్మజ ఆంజనేయులు, గీతా సింధు, పార్వతి,రాజేశ్వరి,శ్రావంతి, టీ ఆర్ ఎస్ నాయకులు అశోక్,కేవల్ నంద కిషోర్,రమేష్ తదితరులు ఉన్నారు.

# టీపీసీసీ ఆధ్వర్యంలో బీఎల్ఏలకు అవగాహన శిక్షణ








నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 14: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ లెవెల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) అవగాహన మరియు శిక్షణా శిబిరం ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలోని జీవన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి జనరల్ సెక్రటరీ సచిన్ సావంత్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఫహీం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై టీపీసీసీ తరపున విచ్చేసిన ముఖ్య శిక్షకులు రాజీవ్‌తో పాటు ఇతర శిక్షక బృందం బూత్ లెవెల్ ఏజెంట్లకు సమగ్ర శిక్షణ అందించారు. ఓటర్ల జాబితా సవరణ విధానం, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, తొలగింపుల ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ..ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటర్ల జాబితా పరిశుద్ధత అత్యంత కీలకమని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బూత్ లెవల్ ఏజెంట్లులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించాలని, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతను ఓటరు జాబితాలో నమోదు చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే వలసలు, మరణాలు, చిరునామా మార్పులు వంటి అంశాలపై ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి ఎన్నికల అధికారులకు అందించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల ఓటు హక్కుల పరిరక్షణలో ముందుండాలని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రయత్నాలు ఎక్కడైనా జరిగితే వెంటనే గుర్తించి, వాటిని అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి, ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముకలని కొనియాడారు. బీఎల్ఏ ఫారం-6, ఫారం-7, ఫారం-8లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు కూడా వాటి వినియోగం గురించి వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేయించడం, తప్పుల సవరణ, మరణించినవారి మరియు వలస వెళ్లిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి బూత్ పరిధిలో సమర్థవంతంగా అమలు చేసి పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో కుళ్లిన గుడ్లు పంపిణీ.




అల్లాదుర్గం జూన్ 14 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సంకల్పంతో పనిచేస్తుంటే పలువురు మధ్య దళారులు ఈ వ్యవస్థను చిన్న భిన్నం చేస్తున్నారు. అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ గర్భిణీకి కాలిపోయిన కోడిగుడ్లను పంపిణీ చేసిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. అంగన్వాడి సెంటర్లో గర్భిణీకి పంపిణీ చేసిన కోడిగుడ్లు కుళ్లిపోయి నల్లగా మరి, దుర్వాసన రావడంతో ఈ విషయమై లబ్ధిదారులు అంగన్వాడి టీచర్ ను ప్రశ్నించారు., మరల ఇలా జరగదని సమాధానం చెబుతున్నారని వాపోయారు. అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసే గుడ్ల నాణ్యత పై సంబంధిత పర్యవేక్షణ అధికారుల క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించవలసి ఉన్నప్పటికీ అలాంటి చర్యలు కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి గుడ్లను పంపిణీ చేయడం వల్ల చిన్నారులకు, గర్భిణులకు తీవ్ర అనారోగ్య సమస్యలు రావడం ఖాయమని జిల్లా ఉన్నతకు అధికారులు స్పందించి కుళ్లిపోయిన కోడిగుడ్లను పంపిణీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.,

## దక్షిణాదిలో కాంగ్రెస్ జైత్రయాత్రకు నాంది

**దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు కొత్త ఊపు తెచ్చే నాయకుడు డీకే**

**బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలి**

**టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి**

**నూతన ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి**



మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 14: కర్ణాటక రాష్ట్ర రాజకీ యాల్లో తన దైన ముద్ర వేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ కి కొత్త శక్తినిస్తున్న ముఖ్య మంత్రి డీకే శివకుమార్ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్య క్షులు డాక్టర్ శ్రవణ్ కుమా ర్ రెడ్డి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ జైత్ర యాత్రకు నాంది పలుకుతారని ఆశాభా వం వ్యక్తం చేశారు. ఇట ీవల కర్ణాటక సీఎంగా బాధ్యతలు చేపట్టిన డీకే శివ కుమార్ ను ఆదివారం బెంగుళూరు లో డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా డీకే శివకు మార్‌కు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినం దనలు తెలిపారు.అనంతరం శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో డీకే శివకుమార్ పాత్ర కీలక మన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంక్షోభ సమయంలో అండగా నిలిచి, కర్ణాటకలో పార్టీని విజయపథంలో నడిపించిన డీకే శివకుమార్ నాయకత్వం దేశవ్యా ప్తంగా కాంగ్రెస్ శ్రేణులకు స్ఫూర్తిగా నిలు స్తోందని డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమ స్యలపై పోరాటం చేసే నాయక త్వమే కాంగ్రెస్ బలమని ఆయన అభిప్రాయప డ్డారు. బీజేపీ వైఫల్యాలపై ప్రజల్లో చైతన్యం అవసర మన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సమస్యలు, ప్రజాస్వామ్య వ్యవస్థల బలహీనత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ-కర్ణాటక కాంగ్రెస్ సమన్వయానికి ప్రాధాన్య మివ్వాలన్నారు. దక్షిణ భారత రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, యువ నాయకత్వాన్ని ప్రోత్సహిం చడం, ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటాలకు కార్యాచరణ రూపొందిం చడం వంటి అంశాలపై సీఎం తో చర్చించినట్లు శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సీఎం డీకే శివకుమార్ నాయకత్వంలో కర్ణాటకలో కాంగ్రెస్ సాధించిన విజయాలు దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నిం పాయని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా దేశ రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, యు వతను కాంగ్రెస్ వైపు ఆకర్షించే వ్యూహాలు, బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై విస్తృ తంగా చర్చ జరిగినట్లు శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## చేగువేరా జయంతి సందర్భంగా

# జీవితంలో జరిగిన సంఘటన ల పూర్తి సారాంశం

**నేటి యువతరా నికి విప్లవమార్గదర్శకుడు.**


**పేదరికం, అసమానతలు, కార్మికుల కష్టాలు, రైతుల బాధలు**

**అతని కళ్లముందు ప్రత్యక్షమయ్యాయి. ప్రపంచ విప్లవానికి ఆదర్శం మూర్తి.**





**కల్వ్ ర్. 14.జూన్. ప్రజా జ్యోతి** తల ఎత్తుకోవడమే కానీ తలదించడం కాదని విప్లవానికి నాంది పలికిన విప్లవ వీరుడు.త్యాగం ఇంత విలువలు విప్లవం ప్రపంచానికి స్వాతంత్రం అంటే పరిచయం చేసి మహానుభావుడు. ఒకప్పుడు, 1928 జూన్ 14న ఎర్నెస్టో చే గెవరా అనే బాలుడు అర్జెంటీనాలోని రోశరివ్ నగరంలో జన్మించాడు. అతని పూర్తి పేరు ఎర్నెస్టో గువేరా డి లా సెర్నా. చిన్నప్పటి నుంచే అతనికి ఆస్తమా సమస్య ఉండేది. అయినప్పటికీ, అతను చదువులోనూ, క్రీడల్లోనూ చురుకుగా ఉండేవాడు. ప్రపంచాన్ని చూసిన యువకుడు ఎర్నెస్టో వైద్య విద్యను అభ్యసిస్తున్న రోజుల్లో, తన స్నేహితుడితో కలిసి మోటార్‌సైకిల్‌పై దక్షిణ అమెరికా అంతటా ప్రయాణం చేశాడు. ఆ ప్రయాణంలో పేదరికం, అసమానతలు, కార్మికుల కష్టాలు, రైతుల బాధలు అతని కళ్లముందు ప్రత్యక్షమయ్యాయి. ఆ దృశ్యాలు అతని మనసును కదిలించాయి. “ఎందుకు కొందరు ఎంతో సంపన్నంగా ఉంటే, మరికొందరు ఆకలితో బాధపడుతున్నారు?” అనే ప్రశ్న అతన్ని వెంటాడసాగింది. ఈ అనుభవాలే అతని జీవితాన్ని పూర్తిగా మార్చేశాయి. విప్లవ మార్గంలో అడుగులు తర్వాత అతను గ్వాటెమాలా వంటి దేశాల్లో రాజకీయ పరిణామాలను దగ్గరగా గమనించాడు. అక్కడ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు విదేశీ ప్రభావాలతో కూలిపోవడం చూసి, సామాజిక మార్పు కోసం పోరాటం అవసరమని నమ్మాడు. 1955లో అతను మెక్సికోలో ఫిడేల్ క్యాస్ట్రో మరియు అతని సోదరుడు రల్ క్యాస్ట్రో లను కలిశాడు. వారు అప్పట్లో క్యూబాలో నియంతృత్వ పాలకుడు ఫులజెన్సియో బాతిష్ట కు వ్యతిరేకంగా విప్లవం చేయడానికి సిద్ధమవుతున్నారు. ఎర్నెస్టో వారి ఉద్యమంలో చేరాడు. అప్పటి నుంచి అతన్ని అందరూ “చే” అని పిలవడం ప్రారంభించారు. అలా “చే గువేరా” అనే పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. క్యూబా విప్లవం 1956లో చిన్న పడవలో మెక్సికో నుంచి క్యూబాకు చేరిన విప్లవకారులు అడవుల్లో దాగి పోరాటం ప్రారంభించారు. ఎన్నో కష్టాలు, ఆకలి, దాడులు ఎదుర్కొన్నా వారు వెనక్కి తగ్గలేదు. చే గువేరా కేవలం వైద్యుడిగానే కాకుండా ధైర్యవంతమైన సైనిక నాయకుడిగా ఎదిగాడు. అతని నాయకత్వం వల్ల విప్లవ బలగాలు బలపడాయి. చివరకు 1959లో క్యూబా విప్లవం విజయవంతమైంది. క్యూబ లో బాటిస్టా ప్రభుత్వం కూలిపోయింది. అధికారంలోకి వచ్చిన విప్లవకారుడు. విప్లవం తరువాత చే గువేరా క్యూబా ప్రభుత్వంలో కీలక పదవులు చేపట్టాడు. పరిశ్రమల అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల మెరుగుదల కోసం పనిచేశాడు. అతను ప్రపంచంలోని అనేక దేశాలకు వెళ్లి క్యూబా తరఫున ప్రసంగాలు చేశాడు. అతని ఆలోచన ఏమిటంటే ప్రపంచంలోని పేదలు, అణగారిన ప్రజలు తమ హక్కుల కోసం పోరాడాలి. అయి తే అతని విధానాలను అందరూ సమర్థించలేదు. కొం దరు అతన్ని సామా జిక న్యాయం కోసం పోరాడిన హీరోగా చూస్తే, మరికొందరు అతని సాయుధ విప్లవ పద్ధతులను విమర్శించారు. కొత్త విప్లవాల కోసం చే గువేరా క్యూబాలో



అధికార పదవుల్లో ఉండటం కంటే ఇతర దేశాల్లో కూడా విప్లవాలను ప్రేరేపించాలని భావించాడు. అందుకే తన పదవులను వదిలి ముందుగా డెమోక్రటిక్ రిపబ్లిక్ అఫ్ ది కంగో కి వెళ్లాడు. అక్కడ ప్రయత్నం విఫలమైంది. తర్వాత అతను బోలివి లో గెరిల్లా ఉద్యమాన్ని ప్రారంభించాడు. కానీ అక్కడ స్థానిక మద్దతు తక్కువగా ఉండటం, సైనిక ఒత్తిడి పెరగడం వల్ల పరిస్థితి క్లిష్టమైంది. చివరి అధ్యాయం 1967 అక్టోబర్‌లో బొలీవియా సైన్యం అతన్ని పట్టుకుంది. మరుసటి రోజు, అక్టోబర్ 9న, 39 ఏళ్ల వయసులో అతను మరణించాడు. అతని మరణంతో ఒక మనిషి జీవితం ముగిసినా, అతని పేరు ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రతీకగా మారింది. వారసత్వం నేడు చే గువేరా చిత్రం ప్రపంచంలో అత్యంత గుర్తింపు పొందిన రాజకీయ చిహ్నాలలో ఒకటి. అతని ముఖచిత్రం టీ-షర్టు, పోస్టర్లు, గోడచిత్రాల్లో కనిపిస్తుంది. అతని గురించి రెండు ప్రధాన అభిప్రాయాలు ఉన్నాయి: కొందరికి ఆయన సామాజిక న్యాయం కోసం పోరాడిన విప్లవ వీరుడు. మరికొందరికి ఆయన సాయుధ పోరాటాలను ప్రోత్సహించిన వివాదాస్పద నాయకుడు. అయితే ఒక విషయం మాత్రం నిజం --- చే గువేరా తన నమ్మకాల కోసం చివరి వరకు పోరాడిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడు. అతని జీవితం ఒక సాధారణ వైద్య విద్యార్థి నుంచి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన విప్లవ నాయకుడిగా ఎదిగిన అసాధారణ ప్రయాణం.

# హత్యనా?.. ఆత్మహత్యనా?.. నీలగిరి వనంలో అనుమానాస్పద మృతి

**కులస్తుడిపైనే మృతుడి భార్యకు అనుమానం**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామానికి చెందిన పారట్ల కుమార్ (30) నీలగిరి వనంలో శవమై తేలడం స్థానికంగా కలకలం రేపింది. మృతుడి భార్య భూలక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. శనివారం రాత్రి మలవిసర్జనకు వెళ్తానని చెప్పి బయటకు వెళ్లిన కుమార్ తిరిగి ఇంటికి రాలేదు. ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని నీలగిరి వనంలో చున్నీతో చిన్నపాటి చెట్టుకు ఉరివేసుకొని విగతజీవిగా కనిపించాడు. తన భర్త మరణం వెనుక బంధువు (కులస్తుడు) అయిన పారట్ల ఆంజనేయులు హస్తం ఉండవచ్చని, అతనిపై తనకు అనుమానం ఉందని భార్య భూలక్ష్మి నర్సాపూర్ పోలీసులను ఆశ్రయించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేస్తునట్లు వెల్లడించారు.

# భక్తుల కొంగుబంగారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి

**నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు**

**శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి**

**జే అంటూ మారుమ్రోగిన ఆలయం**





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 14** కోరిన కోరికలను తీర్చి భక్తు ల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌ డిపల్లి మండలంలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిం చారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఇంచార్జ్ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంక టరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాన్‌షాప్ వివాదం.. ఒకరిపై కత్తితో దాడి

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన కత్తిపోట్ల ఘటన కలకలం రేపింది. ఎస్ఐ రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మన్నే రమేష్ స్థానిక బెల్ట్ షాప్ వద్ద మద్యం సేవిస్తుండగా, అదే గ్రామానికి చెందిన చెన్నం రెడ్డి అక్కడికి వచ్చాడు. రమేష్ బంధువు అనిల్.. చెన్నం రెడ్డి ఇంటి ముందు ఏర్పాటు చేసిన పాన్‌షాప్ డబ్బా విషయమై ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఆగ్రహానికి గురైన చెన్నం రెడ్డి, ఇంటి నుంచి కత్తి తెచ్చి రమేష్‌పై దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో రమేష్ కడుపు, ఛాతీ భాగాల్లో తీవ్ర రక్తగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నర్సాపూర్, అనంతరం మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. బాధితుడి భార్య శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## ఉత్తమ రక్తదాతకు సన్మానం

**సామాజిక సేవ మన అందరి బాధ్యత -- మాజీ మంత్రి కేటీఆర్**

**తెలంగాణ భవన్‌లో కేటీఆర్ చేతుల మీదుగా ఉత్తమ రక్తదాత సంతోష్‌రావుకు సన్మానం**





**ప్రజా జ్యోతి రేగోడ్ (జూన్ 14):** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్ అందోల్ నియోజకవర్గం రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామానికి చెందిన యువకుడు శాంరాయినోళ్ళ సంతోష్‌రావును ఉత్తమ రక్తదాతగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా యువత రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు 41 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన సంతోష్‌రావు సేవలను అభినందించారు. సంతోష్‌రావు మాట్లాడుతూ 2006 సంవత్సరం నుంచి నిరంతరం రక్తదానం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. యువతలో రక్తదానం పట్ల సానుకూల దృక్పథం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. 2017లో మహమ్మద్ ముజాహిద్ చిస్తీ ఆధ్వర్యంలో స్థాపించబడిన "నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్" వాట్సాప్ గ్రూప్ ద్వారా రక్తదాన సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సంస్థలో ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మున్నీర్, సభ్యులుగా సంతోష్‌రావు పాటిల్, డాక్టర్ ఓం ప్రకాష్, రాజు తదితరులు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి, ఇప్పటివరకు దాదాపు 6 వేల మందికి పైగా అవసరమైన రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడినట్లు వివరించారు. ఇదే స్ఫూర్తితో మరింత మంది యువత రక్తదాన ఉద్యమంలో భాగస్వాములు కావాలని సంతోష్‌రావు పిలుపునిచ్చారు.

# రజతోత్సవ వేడుకలకు అంకురార్పణ...







**అయ్యప్ప ఆలయంలో లక్ష పుష్పార్చన...**

**రుద్ర పారాయణం ,శ్రీసూక్త పారాయణం**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 14:** వేద బ్రాహ్మణుల రుద్ర పారాయణం...మాధవానంద సరస్వతీ స్వామి అనుగ్రహ భాషణం...భక్తుల కోలాహలం నడుమ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ రజతోత్సవ వేడుకలు. ఆదివారం వైభవంగా జరిగాయి. ఆలయం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భాగంగా తొలి రోజు అయ్యప్ప, గణపతి, సుబ్రమణ్యం స్వాముల విగ్రహాల అలంకరణ, మహాభి షేకం నిర్వహించారు. అనంతరం ఆలయం లో విగ్రహాలకు మాధవానంద సరస్వతీ స్వామి, మధుసూదనానంద స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద బ్రహ్మణులు 1,365 రుద్ర పారాయణాలు, శ్రీ సూక్త పారాయణం నిర్వహించారు. అనంతరం లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష పుష్పార్చన అనంతరం అయ్యప్ప స్వామికి పుష్ప సమర్పణ చేశారు. సాయంత్రంమహిళల చేత గణపతి స్తోత్రం పారాయణం. నిర్వహించారు. పెద్దలను గౌరవించాలి... పెద్దలను గౌరవించడం ద్వారా ఇప్పటికీ సంస్కృతి,సాంప్రదాయాలు బతికి ఉన్నాయని మాధవానంద సరస్వతీ స్వామి అన్నారు. అయ్యప్ప ఆలయంలో లక్ష పుష్పార్చన అనంతరం ఆయన అనుగ్రహ భాషణం చేశారు. తల్లిదండ్రులకు సేవ చేయాలని, వారితో కొద్దిసేపు గడపాలని సూచించారు. వర్షాలు పడితే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అష్టకాల విద్యా మనోహర్ శర్మ, ఆలయ సేవకుడు వైద్య రాజు, వేద పండితులు వైద్య శ్రీనివాస్ , అశోక్ , పట్టణ సీఐ మహేష్, మున్సిపల్ మాజీ చైర్మెన్ చంద్రపా ల్ , మాజీ వైస్



చైర్మ న్ రాగి అ శోక్ , అ య్యప్ప సేవా సమాజం బాధ్యులు వీర్ కుమార్ , రాగి చక్రపాణి గంగ లక్ష్మీపతి, కొండ శ్రీనివాస్ పురం వెంకట్ నారాయణ , ఉప్పల శ్రీనివాస్ యచం చిన్నరాజు, శ్రీకాంత్ రెడ్డి, రాధాకృష్ణ, రమేష్, ప్రభుగౌడ్ కిషన్, బచ్చుపార్థివనాథ్ పాల్గొన్నారు.

# కోలాహలంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 14:** మెదక్ పట్టణ వాసుల ఆరాధ్య దైవం. శ్రీ మాత నల్ల పోచమ్మ దేవాలయం కు పట్టణ వాసులు ఘనంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు.ఆదివారం రోజు మృగశిర కార్తిని పురస్కరించుకొని ఉదయం నుండి మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం నైవేద్యం సమర్పిచి ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రత్యేక అలంకరణతో వెలిసిన శ్రీ మాత నల్ల పోచమ్మకు సాయంత్రం వేళ ఘనంగా బండ్ల ఊరేగింపు వైభవము గా.నిర్వహించారు. పట్టణంలోని పిట్లం బేస్ నవపేట్, మార్కెట్ , కోల్లిగడ్డ, శాంతినగర్, నరసిఖేడ్, తదితర వార్డుల నుండి బండ్లను ఊరేగించారు.అమ్మవారి ఎడ్లబండ్ల కార్యక్ర ౕమాన్నీ తిలకించ డానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి



వచ్చారు. ఎలాంటి సంఘట నలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిం చారు. ఈ ఊరేగింపు కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు లింగారెడ్డి గారి లింగారెడ్డి ,మల్లారెడ్డి రాంరెడ్డి, మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు, మెదక్ పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

# కౌడిపల్లిలో ఘనంగా తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) జెండా ఆవిష్కరణ







**కౌడిపల్లి, జూన్ 14 (ప్రజా జ్యోతి):** కౌడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన (టిఆర్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా ఇన్‌చార్జి చంద్రశేఖర్, నర్సాపూర్ తాలూకా ఇన్‌చార్జి గణేష్, రాష్ట్ర నాయకురాలు చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలం గారి అపర్ణ నేతృత్వంలో జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలను చేతబట్టి నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ అధినేత కవితక్క ఆదేశాల మేరకు మే 25 నుంచి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా జెండా పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో సామాజిక న్యాయం సాధన, రైతు సంక్షేమం, కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నాయకురాలు చలం గారి అపర్ణ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని, తెలంగాణ అభివృద్ధి కోసం కవితక్క నాయకత్వంలో పార్టీ ముందుకు సాగుతోందని అన్నారు. కవితక్కను ముఖ్యమంత్రిగా చూడడమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్ ఇన్‌చార్జి గణేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నర్సాపూర్ ప్రాంతంలో టిఆర్ఎస్ బలోపేతం అవుతుందని, ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో విజ యాన్ని సాధించేందుకు కృషి చేసా్తమని తెలిపారు. రాష్ట్ర మహి ళా నాయకురాళ్లు లలిత, అనిత యాదవ్, స్రవంతి, స్వర్ణ మాట్లా డుతూ సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఉచిత విద్యా-వైద్య సేవల అమలు కవితక్క నాయ కత్వంలోనే సాధ్యమవు తుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కవితక్క ముఖ్యమంత్రి కావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అతిథు లను శాలువాలతో ఘనంగా సత్క రించారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు, కార్యక ర్తలు జెండా వద్ద నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిత యాదవ్, స్రవంతి, రమేష్, స్వర్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి





**మండల బి ఆర్ ఎస్ యువత అధ్యక్షులు సంతోష్ రావు**

**కేపీఎల్ టోర్నమెంట్ విజేత లయన్స్ జట్టు**

**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 14:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించ డంతోపాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు చౌరి గారి భాస్కర్ స్పష్టం చేశారు. మండల కేంద్రమైన కొల్చారంలో దివంగత ముత్యం ప్రవీణ్ కుమార్ స్మారకార్థం కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంటును చౌరి గారి భాస్కర్ తన సొంత డబ్బులతో ప్రవీణ్ కుమార్ పై ఉన్న అభిమానంతో ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు గ్రామానికి చెందిన యువకులు ఆరు జట్లుగా ఏర్పడి టోర్నమెంటులో పాల్గొన్నా రు. ఆదివారం నాడు ఫైనల్ మ్యాచ్ లో లయన్స్ జట్టు, వారియర్స్ జట్టు, పోటీ పడగా రన్నర్ గా వారియర్స్ జట్టు, ఫైనల్ విజేతగా లయన్స్ జట్టు గెలుపొందారు. ఫైనల్ విజేతకు కేపీఎల్ ట్రోఫీతో పాటు 4000 రూపాయలు నగదు పురస్కారం అందజేశారు. రన్నర్ విజేతకు రన్నర్ ట్రోఫీ తో పాటు 2000 రూపాయలు నగదు పురస్కారం అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బ్యాగరి కృష్ణ, అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాగల్ల ఆనంద్, ముత్యం అనిల్, రాజేందర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సంతోష్ కుమార్, ఆరు జట్ల క్రీడాకారులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన విద్యా సంవత్సరానికి ఘన స్వాగతం

**కొత్త ఆశయాలతో విద్యా ప్రస్థానం ప్రారంభం**

**లక్ష్యసాధనకు విద్యార్థులు సిద్ధం**




**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 14:** నూతన విద్యా సంవత్సరం సందర్భంగా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు క్రమశిక్షణ, నిరంతర కృషి, జ్ఞానార్జనతో ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి, నాణ్యమైన విద్య అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద డమే పాఠశాల లక్ష్యమని ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య మరియు ఉపాధ్యాయ బృందం తెలిపారు. కొత్త ఆశయాలు, కొత్త లక్ష్యాలతో విద్యార్థులు విద్యాభ్యాసాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు.

# పాఠశాల భవనంలోకి ఎంపీడీవో కార్యాలయం

**మూడు బిల్డింగుల్లో 2 కార్యాలయానికి,**

**అంగన్‌వాడీకి..**

**మరి పాఠశాల పరిస్థితేంటి..?**

**పెంచికల్‌పేట్ :** పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని ఎలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మూడు భవనాలున్నాయి. రెండు భవనాల్లో పాఠశాల.., మరో భవనంలో అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతున్నది. పాఠశాలలో నుంచి 5వ తరగతి వరకు దాదాపు 45 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు దాదాపు 25 మంది, ఒక టీచర్, ఆయా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలకు 40 ఏండ్ల చరిత్ర ఉన్నది. అయితే నాలుగు రో జుల క్రితం హుటాహుటినా ఎంపీడీవో కార్యాలయంగా మార్చారు. రెండు భవనాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఒక భవనంలో పంచాయతీ విభాగం ఎంపీడీవో, మరో భవనంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ విభాగం ఏపీవో కార్యకలాపాలు సాగిస్తున్నారు. రెండు విభాగాలు కలిసి దాదాపు 10 మంది సిబ్బంది తోపాటు, 12 మంది పంచాయతీ కార్యదర్శులు, 12 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు నిత్యం ప్రజా అవసరాలు, సమస్యలతో వచ్చే జనాలతో కార్యాలయం సందడితో నిండిపోతున్నది. ఇలా ఉండే ఈ ఆవరణలో పాఠశాల నిర్వహణ సాధ్యమవుతుందా..? అధికారులు భవన సమస్యలను తీర్చి అకడే సర్దుబాటు చేస్తారా..? లేక సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలలోని గదులకు తరలిస్తారా..? అనే సందేహంలో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానోపాధ్యాయుడికి సమాచారం ఇవ్వకుండానే ఎంఈవో రమేశ్ బాబు పాఠశాలలోని సామగ్రిని పక భవనంలోని అంగన్‌వాడీ కేంద్రానికి తరలించి, మౌఖిక ఆదేశాలతో ఎంపీడీవో కార్యాలయాన్ని పాఠశాలలోకి అనుమతించారని పలువరు అంటున్నారు. ఎలపల్లి ప్రాథమిక పాఠశాలను సంజీవనగర్ పాఠశాలలోకి తరలించే ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు సమాచారం. కానీ, తల్లిదండ్రులు మాత్రం పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించకుండా ఇకడే నిర్వహించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## భరతనాట్య ప్రదర్శనకు బయలుదేరిన చిన్నారి...

# రోడ్డు ప్రమాదంలో విషాదాంతం










- ఆర్టీసీ బస్సు ఢీకొని 13 ఏళ్ల వైష్ణవి మృతి
- అమ్మమ్మ ఊరి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ఘోర ప్రమాదం
- కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు

**అందోలు, జూన్14, (ప్రజా జ్యోతి):** కళారంగంలో ప్రతిభ చాటుకోవాలని కలలు కంటున్న ఓ చిన్నారి జీవితం రోడ్డు ప్రమాదంలో అర్థాంతరంగా ముగిసింది. భరత నాట్య కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్సా హంగా సిద్ధమైన 13 ఏళ్ల బాలిక, స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పుర్రగోని వైష్ణవి (13) రెండు రోజుల క్రితం తన అమ్మమ్మ గ్రామమైన పుల్కల్ మండలం మిన్పూర్‌కు వచ్చింది. బంధువుల ఇంట్లో జరిగిన కార్య క్రమంలో పాల్గొన్న అనంతరం ఆదివారం ఉదయం స్వగ్రామానికి తిరిగి బయలు దేరింది. అయితే ఆ ప్రయాణమే ఆమె జీవి తంలో చివరి ప్రయాణంగా మారిం ది.

**న్యూ ఒన్నాపూర్ శివారులో ఘోర ప్రమాదం**

మిన్పూర్ గ్రామానికి చెందిన కాసాల బాలరాజ్ (45) తన టీవీఎస్ బండిపై వైష్ణవి తో పాటు కుటుంబ సభ్యులను తీసు కుని పెద్దాపూర్ వైపు వెళ్తున్నారు. న్యూ ఒన్నాపూర్ గ్రామ శివారులోని 161 జాతీయ రహదారి పై ప్రయాణిస్తుండగా, జోగిపేట వైపు నుంచి సంగారెడ్డి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొ ట్టింది. ప్రత్యక్ష సాక్షు ల కథనం ప్రకారం, బస్సు వేగంగా రావడం తో బండిపై ఉన్నవారు అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. ఈ క్రమంలో వైష్ణవి రోడ్డుపై పడిపోగా బస్సు ముందు చక్రం ఆమె ము ఖంపై నుంచి వెళ్లింది. తీవ్ర గాయాలతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. వైష్ణవి మరణ వార్తతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రెండు రోజుల క్రితమే అమ్మమ్మ ఇంటికి వచ్చిన చిన్నారి, తిరిగి ఇంటికి చేరకముందే మృతి చెందడం అంద రినీ కలచివేసింది. భరతనాట్యంపై ఆసక్తి కలిగిన వైష్ణవి త్వరలో ఒక కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండగా ఈ విషాదం చోటుచేసు కోవడం మరింత బాధాకరంగా మారింది.

**మరో ముగ్గురికి గాయాలు..కేసు నమోదు**

ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న కాసాల బాలరాజ్‌కు కుడి కాలు, కుడి చేయి, తలకు గాయాలు కాగా, ఆయన కుమార్తె రమ్యశ్రీకి ముఖం, చేతులు, కాళ్లపై స్వల్ప గాయాల య్యాయి. మరో వ్యక్తికి కూడా స్వల్ప గాయా లు అయినట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న పుల్కల్ పోలీసులు వెంట నే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 108 అంబులెన్స్ ద్వారా గాయ పడిన వారిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సును అతివేగంగా, అజాగ్ర త్తగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పుల్కల్ ఎస్సై ఎన్. విశ్వజన్ తెలిపారు.

**161 పై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు**

జాతీయ రహదారులపై నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇదే జాతీయ రహదారిపై కన్సాన్ పల్లి, గడి పెద్దాపురం గ్రామాల సమీపంలో రెండు వరుస ప్రమాదాలు జరిగి ఇద్దరు మరణించారు. ఆ ప్రమాదాల్లో కూడా ద్విచక్ర వాహనం పై వెలుతున్న వారే చనిపోవడం గమనార్హం. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మరింత జాగ్రత్తగా ఉండాలని, భారీ వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరుతున్నారు. కాగా ఈ ఘటన మరోసారి రోడ్డు భద్రతపై ప్రశ్నలు లేవనెత్తింది. ఒక కళాకారిణిగా ఎదగాల్సిన బాలిక జీవితం రోడ్డుప్రమాదంలో ముగి యడం అందరినీ కలచివేసింది. భరతనాట్య వేదికపై చప్పట్ల మధ్య మెరవాల్సిన వైష్ణవి, ప్రమాదంలో మృతి చెందడం విషాదకరంగా మారింది.

## ఫోర్జరీ కేసులో నలుగురు అరెస్ట్




**మెట్‌పల్లి :** మెట్‌పల్లి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ ముద్రలతో తప్పుడు పత్రాలు సృష్టించిన కేసులో రాజుల దేవీ నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేశ్, పాకాల రాకేశ్‌ను మెట్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను సీఐ సురేశ్‌కుమార్ వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఐదో వార్డు (ఆరపేట) శివారులోని సర్వే నంబర్ 191లోని ఎనిమిది గుంటల భూమికి నకిలీ ఆబాది సర్టిఫికెట్ తయారు చేసి భూమి రిజిస్ట్రేషన్ చేసినట్టు గత నెలలో తహసీల్దార్ నీతా గుర్తించారు. ఆ తర్వాత ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరుగురు కలిసి తప్పుడు పత్రాలు సృష్టించినట్టు ధ్రువీకరించారు. నిందితుల వద్ద నుంచి కంప్యూటర్ పరికరాలు, రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. కాగా, కేసులో నలుగురిని అరెస్టు చేశారు. బెజ్జారపు మధుసూదన్, అంగారి శంకర్ పరారీలో ఉండగా, త్వరలోనే వీరిని పట్టుకుంటామని సీఐ వెల్లడించారు. సమావేశంలో ఎస్ఐ కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధికి కృషిచేద్దాం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార

**శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార డైరెక్టర్లు, అధికారులకు పిలుపునిచ్చా రు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్లు, అధికారులతో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి, కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు, డీసీపీ భాసర్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఓపెన్ కాస్ట్‌ను సందర్శించి, రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి ఉత్పాదకత, నిల్వ, రవాణా వంటి అంశాలతోపాటు, గ్రేడ్ 10, 11 బొగ్గు ఉత్పత్తి, నిల్వ ప్రదేశాలు, రికార్డులు పరిశీలించినట్లు వెల్లడించారు. కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా సేవలు అందించనున్నట్లు తెలిపారు. డైరెక్టర్లు గౌతమ్ పోట్రూ, ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమల్‌రావు, బీ వెంకన్న, జీఎం శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ వీరభద్రం, జీఎం సేఫ్టీ రఘుకుమార్, నాయకలు, అధికారులు పాల్గొన్నారు.

## సోంపల్లి ఇసుక ర్యాంపులో అక్రమ ఇసుక రవాణా.. లారీలను అడ్డుకున్న స్థానికులపై దాడి..?

**బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండలం సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారంతో గ్రామానికి చెందిన బీసీ కాలనీవాసులు లారీలను అడ్డుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఇసుక ర్యాంపులో నిబంధనలకు విరుద్ధంగా జీరో వ్యాపారం జరుగుతుందని బీసీ కాలనీకి చెందిన కొందరు యువకులు, గ్రామస్థులు ర్యాంపులో శనివారం రాత్రి ఇసుక లారీలను నిలిపివేసే ప్రయత్నం చేయగా ఆ సమయంలో ర్యాంప్ నిర్వాహకులకు చెందిన కొందరు దాడి చేశారని.. ఈ విషయంపై మాట్లాడేందుకు గ్రామస్థులు ఆదివారం కూడా ర్యాంపు వద్దకు వెళ్లినట్లు తెలిసింది. ర్యాంపు వద్ద స్థానికులపై నిర్వాహకులు దాడిచేసిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఆదివారం బ్లూకోట్ కానిస్టేబుల్, హోంగార్డు విచారణకు వచ్చి విచారణ అనంతరం తిరిగి వెళుతుండగా ఇసుకలారీ పోలీసు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిందని.. ఈ ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలుకావడంతో భద్రాచలం ఆసుపత్రికి తరలించినట్లు అక్కడి స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఇసుక ర్యాంపుల నిర్వాహకులు చేసేది అక్రమ వ్యాపారమైనా ఇలా ప్రశ్నించిన, అడ్డుకున్న వారిపై దాడులు చేయించడం ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు.

**పోలీసులకే రక్షణ కరువైందా...?**

అసాంఘీక శక్తులను అణిచివేసే రక్షకభటులకే రక్షణ కరువైందా అనే అనుమానం తాజాగా బూర్గంపహాడ్ మండలం సోంపల్లి వద్ద జరిగిన సంఘటనతో రుజువైంది. సోంపల్లి ర్యాంపు వద్ద లారీలను స్థానికులు అడ్డుకుంటున్నారన్న సమాచారం రావడంతో బ్లూకోట్ కానిస్టేబుళ్లు అక్కడకు చేరుకుని సమస్యను పరిష్కరించి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా సమర్ధవంతంగా వ్యవహరించి తిరిగి వస్తుండగా లారీ వెనుక నుంచి పోలీసు వాహనాన్ని ఢీకొట్టడంతో వారు ప్రమాదానికి గురై భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు చెప్పడం వెనుక ఇసుక ర్యాంపు నిర్వాహకుల దాడులు ఏవిధంగా ఉన్నాయో తేటతెల్లమవుతోంది. బూర్గంపహాడ్ మండలంలో ఇలాంటి మసలు ఇప్పటికే పలుమార్లు చోటుచేసుకున్నాయని ఇసుక అక్రమార్కులు అక్రమ రవాణా అడ్డుకునే, ప్రశ్నించే వారిపై దాడులకు దిగడం కొత్తకాదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**సోంపల్లి ఘటనపై బూర్గంపహాడ్ ఎస్సై క్లారిటీ..**

బూర్గంపహాడ్ మండలం సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద స్థానికులు లారీలను అడ్డుకుం టున్నారని సమాచారం రావడంతో బ్లూకోట్